# చెదిరిన మబ్బులు

డాక్టర్ బి.జి.వి. నరసింహారావు

రోజూ నవ్వుతూ ఎదురొచ్చే రాధ ఆనాడు ఎదురు రాకపోగా రుసరుస లాడుతూండటం సుబ్బారావుకి కొంచెం మనసులో అదోలా వున్నా బాధతోనే బయలుదేరాడు కాలేజీకి

రెండు మూడు రోజుల నుంచి రాధ ప్రవర్తనలో మరి మార్పు కొట్ట్వొచ్చినట్లు కనిపిస్తుంది కోపంతో వున్నప్పుడు తన అందం గూర్చి పుట్టింటివారి ఆస్తిపాస్తులను గూర్చి పదేపదే చెప్పటం అవకాశ మున్నప్పుడల్లా తనపై విసుర్లు విసరటం భర్తగా సహించ లేక పోతున్నాడు మంచి మనసున్న సుబ్బారావు రాధ మనసు నొప్పించటం ఇష్టం లేక ఏదోలా సరిపెట్టు కుంటున్నాడు

స్కూటరు నడుపుతున్నాడే గాని- ఇవే ఆలోచనలు ఆమె ప్రతీ కదలికలోని బావాలు వద్దనుకున్నా జ్ఞాపకం వస్తున్నాయి నిజమే- తను అంత అందగాడు కాక పోయినా అందహీనుడు మాత్రం కాదు తనతో పోలిస్తే రాధ వో చక్కని చుక్కే అనటంలో అతిశయోక్తి లేదు ఎన్నోసార్లు మిత్రులు కూడా నిజంగా నివ్వు అదృష్టవంతుడివిరా సుబ్బారావు అంటే- కాలరెత్తి సరదాపడేవాడు ఆ మాట చాలా సార్లు రాధతో చెప్పాడు కూడా-

తన అందాన్ని గూర్చి రాధ అస్తమానం గొప్ప చెప్పు తున్నప్పుడు - అంత అందమైన రాధ తనకు దక్కిందే అని సంతోష పడినా ఎందుకో ఈ రోజు మాత్రం ఆమె తికమక మాటలలో స్వచ్ఛత ఏమాత్రం కనిపించలేదు

తనకు ఎంతో అన్యాయం జరిగి పోయిందని ఏ డాక్టరునో ఇంజనీరునో చేసుకోదగ్గ, కొనుక్కో దగ్గ స్తోమత వుండి కూడా చివరకు- తల్లి తండ్రులు కూడా తనకి తీరని అన్యాయం చేసారన్న భావన ఆమె ప్రతీ చేష్టలోను ప్రతీ మాటలోను ధ్వనిస్తూ, వద్దనుకున్నా ప్రతిధ్వనిస్తున్నాయి ఆ ఇంటిలో

ప్రత్యక్షంగా తనను కించపరచక పోయినా తననే ఎత్తి పొడుస్తున్నట్లు అనిపిస్తుంది

ఏం జరిగినా తనకు రాధంటే పంచప్రాణాలు రాధ లేకపోతే ఒక్క నిముషం బ్రతక లేనన్న సంగతి రాధకు తెలుసు

రాధ మాటలో కరటు తనం కన్పించినా ఆమె మనసు విశాలమైంది నిర్మలమైంది

ఆమెలో ఇటీవల కనిపించే మార్పుకి కారణం ఎంత ఆలోచించినా అంతు చిక్కటం లేదు సుబ్బారావుకి

ఆమె ఎందుకిలా ప్రవర్తిస్తుంది

ఆలోచించే కొలది మనసు బారమవుతుంది-

ఆలోచనల సుడి గుండంలో ముఖం పీక్కుపోయి నాలుగు రోజుల నుండి నిద్రాహారాలు లేనట్లు నీరసంగా తయారయాడు

కాలేజీ ఆఫీసులోనికి అడుగు పెట్టాడు

నమస్కారం సార్,

అచేతనంగానే నమస్తే! నమస్తే! అంటూ ముందుకు పోతున్నాడు

ఏ పలకరింపు వినిపించటం లేదు

వినిపించు కోవాలన్న తలంపు లేదు తనకి- తన తలంపంతా రాధ లోని మార్పును గూర్చే

స్టాపు రూములో కుర్చీలో కూలబడ్డాడు ఎంత టైమయిందో తెలియదు ఇంతలో సార్! మీ క్లాసుంది సార్! అన్న పిలుపుకి మెలకువ వచ్చి-

అప్పుడే 11 గంటలయిందా! ఆశ్చర్యంగా వాచీ చూచుకొని ఇప్పుడే వస్తాను - మీరు నడవండి అంటూ-

రెండు చాక్ పీసులు, డస్టరు తీసుకొని క్లాసువైపు నడిచాడు క్లాసుకు వెళ్ళాడే గాని మనసు మనసులో లేదు ఏదో వెలితి కనిపిస్తుందతనిలో ఎంతో ఉషారుగా, అందర్నీ నవ్విస్తూ, నవ్వుతూ పాఠం చెప్పే సుబ్బారావుని చూచి మాష్టారు ఏదో బాధలో వున్నట్లున్నారు-అనుమానం కలిగింది విద్యార్థు లందరిలో -

అటెండన్స్ పిలచే తీరులోనే అర్థమయింది అందరికి మాష్టారు మనసు బాగులేదని ముఖ కవలికలలో ఎంత మార్పు - అనుకున్నారు అందరూ

క్లాసులో 72 మంది వుంటే - సివెన్టీ త్రీ, ఫోర్ ఫైవ్ ఎయిట్టీ అనిపిలుచుకు పోతుంటే అంతా ఆశ్చర్యంతో అలాగే నిశ్చేష్టులైనారు

ఎవరూ పలకక పోయే సరికి తలెత్తి చూచి- పొరపాటును తెల్సుకొని- అయామ్ సారీ! మనసు బాగోలేదు అంటూ - సెలవు చీటీ క్లాసులోనే వ్రాసి ప్రిన్సిపాల్ గారికి పంపించాడు విద్యార్థితో

* * *

రాద మనసు బాహ్య సౌందర్యానికి అంకితమైనట్లు -పైకి కనిపించే అందపు మత్తులో మునిగి తేలుతుంది ఎవరన్నా అందంగా కనిపిస్తే ఆ అందాన్ని ఆశ్వాదిస్తూ తనకా అదృష్టం లేనందుకు మదన పడుతూ రానురాను భర్త పట్ల నిర్లక్ష భావనతో అనురాగం తగ్గుతూ అందరి మీద ఏహ్యబావాన్ని తనకు తెలియకుండానే పెళ్లి విషయంలో అన్యాయం చేశారని- తన జీవితాన్ని పాడు చేశారని ఇలా ఏవేవో ఆలోచనలు - అనుక్షణం ఆలోచనలతోనే సతమత మవుతుంది రాధ కిటికీ దగ్గర కూర్చొని శూన్యం లోనికి చూస్తుంది వారం రోజుల క్రితం ఎదురింటిలో దిగిన- చక్రీ- అబ్బ ఎంత చక్కటి పేరు.. ఎంత అందగాడు ఆ ఇంటి పైనే తన మనసు దృష్టి లగ్నమైనాయి గతాన్ని జ్ఞాపకం చేసుకుంటుంది-

ఎదురింటిలో కొత్తగా ఎవరో దిగినట్లున్నారు లారీనిండా సామాన్లు, పూలకుండీలు- బాగా డబ్బున్న వారిలా ఉన్నారు ఇంతలో- గాడ్రేజ్ బీరువాలు, టి వి - తప్పక స్థితి మంతులే అనచ్చు తను కిటికీ దగ్గర కూర్చుంటే రోడ్డు మీదున్న వారికి తను కనిపించదు గాని తనకు మాత్రం అందరూ కనిపిస్తారు రోజూ తీరిక సమయాలలో తను చేసే పనిఇదే

ఇంతలో రిక్షానుంచి - ఒక్కసారి ఎంత అందగాడు - అంత అందగాడిని తనెప్పుడూ చూడలేదు తన-కళ్లను తానే నమ్మలేక పోతుంది అతనితో పాటు దిగిన ఆవిడ ఛామన ఛాయతో వుంది అతనినే చూస్తూ అలాగే వుండి పోయింది ఆక్షణం మనసుపరిపరి విధాల పోయింది కాలేజీలో చదువు కుంటున్నప్పుడు తను కలలు కనేది- ఇలాంటి అందగాడిని చేసుకోవాలని కాని తనకా అదృష్టం కలగలేదు తన కలలన్నీ కరిగి పోయాయి తను మాత్రం ఆ ఆనందాన్ని ఇతరులకెందుకు దక్కనివ్వాలి తన ఛీ ఛీ తను వివాహితనని కూడా మర్చిపోయి తప్పు చెయ్యటం లేదుగా చెడుగా ఆలోచించటం లేదుగా- మరో భావన మనసులో చిగురించింది వెంటనే - ఏం! అందంగా వున్నాడు, అటువంటి వాడు భర్తగా దొరకటం అదృష్టమనుకోవటం తప్పా- తనను తానే సముదాయించుకుంది ఆ రోజంతా తన మనసు ఆలోచనలు ఎదురింటిని గూర్చే ఎంత తొందరగా వెళ్ళి వాళ్లతో పరిచయం చేసుకుందామా అని ఉవ్విళ్లూరుతుంది

సాయంత్రమైంది ఎదురింటి ఆయన సంచితో బయటకు బయలు దేరాడు బజారుకేమో ఇదే సమయమని వెళ్ళి ఇంటి తలుపు తట్టింది తలుపు తెరచిన ఆమె రాదను చూచి

మీరు

ఆ! ఎదురిల్లే మాది! మిమ్మల్ని చూద్దామని

రాదను కూర్చోబెట్టి – కాఫీ తెస్తా నుండండి అంటూ లోపలకు వెళ్ళబోయిందామె

ఇల్లింకా సర్దినట్లు లేదు అబ్బే! వద్దులెండి మరోసారి వస్తానని లేచింది

నేను కూడా ఇంకా కాఫీ త్రాగలేదు – రెండు నిముషాలలో తయారు చేస్తా కూర్చోండక్కయ్యా అందామె

ఎంత కలుపుగోరుతనం – అబ్బ ఎంతలో వరసకలిపింది – వరస కూడా బాగానే వుంది– చాలా సంతోషించింది రాద

కాఫీ కప్పు అందిస్తూ నాపేరు రాదిక అక్కా

నాపేరు రాద

పేర్లు కలిసాయి మనసులు కూడా కలుస్తాయి తప్పక అనుకున్నా రిద్దరూ మనసులోనే

రాదికే చెప్పుకుపోతుంది ఆయన ఇంజనీరని పేరు చక్రీ

ఎంత ముద్దు పేరో – తన భర్త పేరు వుంది సుబ్బారావు సుబ్బారావు అని గొణుక్కుంది తనలోనే రాద–

మాటల్లో పడి ఎంత టైమయిందో ఇద్దరి మధ్య ఆత్మీయత పెరిగి పోయింది

ఇంతలో బజారునుంచి వచ్చిన చక్రీని చూడగానే వస్తానంటూ లేచింది రాద

పరవాలేదక్కా కూర్చోండి అంటూ భర్తను పరిచయం చేసింది రాదకు

నమస్కారమండి

ఎంత శ్రావ్యకంఠమో – నమస్కారమండి గాబరాపడుతూనే అంది

ఆనంద పరవశంతో బయట కొచ్చింది

తనింట్లో కాలు పెడుతూనే ఎంత దారుణం – తనకు చదువు, ఆస్తి అంతస్తూ వుండి కూడ అందమైన వాడిని భర్తగా పొందలేక పోయానే కాలేజీ బ్యూటీగాపేరు పొందిన తను చివరకు ఛీ ఛీ అంటూనే ఇంట్లో ప్రవేశించింది అప్పటి నుండి అందరి మీద ఏదో తెలియని కసి

జానకమ్మ పిలుపుతో ఈ లోకంలోని కొచ్చింది రాధ ఏమిటీ పగటి కల కంటున్నానా పాత జ్ఞాపకాలు గుర్తుకు వచ్చి మనసు మరి వికలమైంది ఎంత అందగాడు అందంతో పాటు ఆ శ్రావ్యకంఠం మత్తెక్కించే ఆ చిలిపి చూపులు – ఎదైనా అదృష్టం వుండాలి తనకు తెలియ కుండానే తన మనసు ఆలోచిస్తుంది ఈ ఆలోచనలతో మనసు మరీ కలుషితమై అందరి మీద ఏహ్యభావం నెమ్మ నెమ్మదిగా చోటు చేసుకోవటం మొదలైంది

రోజూ ఎదురింటికి వెళ్ళడం ఇంచు మించు రోజంతా అక్కడే కబుర్లతో గడపటం జానకమ్మగారికి ఎందుకో నచ్చలేదు అయితే కోడలిని మందలించగల శక్తి వున్నా మనసు కష్ట పెట్టటం ఇష్టంలేక నోరు విప్పలేక పోయింది ఇంట్లో ఏ కారణం లేకుండానే వాతావరణం కలుషితమైంది ఏదో వున్నాం – ఉన్నందుకు తింటున్నాం – అన్నట్లు ఇంట్లోని వారంతా తిరుగుతున్నారు

* * *

సుబ్బారావు సందు చివరలో నున్నప్పుడే స్కూటరు హారను విని ఏ స్థితిలో నున్నా అలాగే గుమ్మం దగ్గర కొచ్చే రాద గుమ్మం ముందు తను ఎన్నిసార్లు హారను కొట్టినా కనిపించలేదు

రాదేమోలే అనుకొని స్కూటరు స్టాండు వేసి గేటు తీసి లోపలకు తీసుకొచ్చాడు స్కూటరుని

ఇంటి వాతావరణం ప్రశాంతంగానే వుంది మనుషుల మనసులు మాత్రం అశాంతితో నిండుకొన్నాయి

కాలింగ్ బెల్ నొక్కాడు

శ్రావ్యమైన పిట్ట అరుపు ఎలుపులా వినిపించింది– మరోసారి నొక్కాడు

– – – – కొంత సేపటికి తలుపు తెరచుకుంది

ఇంత సేపటి నుంచి కాలింగ్ బెల్ నొక్కినా ఎవరికి వినిపించటం లేదా గట్టిగానే కోపంగానే అన్నాడు–



రాదతో కాదు, ఎదురుగా నున్న తల్లి జానకమ్మతో –

అదికాదురా! రాద తలనొప్పంటూ పడుకుంది లోపల – పెరట్లో నుంచి రావటం లేటయింది –

ఉదయం బాగానే వుంది – సరిగ్గా ఇంటి కొచ్చేసరికి తలనొప్పా సరే అని సరాసరి బెడ్ రూములోనికి వెళ్ళాడు –

ఏం! రాధా ఎలా వుంది?

జవాబు లేదు

నిన్నే – వంట్లో బాగాలేదా? తలనొప్పా?

ఏడుపు వెక్కి వెక్కి ఏడుస్తుంది! గట్టిగా కొప్పడటానికి వచ్చిన సుబ్బారావు నీరు కారిపోయాడు రాద ముఖం చూచి

ప్రక్కలో కూర్చొని బుజ్జగించబోయాడు – చేతిని విదిలించి కొట్టింది

మరి దగ్గరగా కూర్చున్నాడు – పట్టుదలతో

కోపంగా చేతితో ప్రక్కకి తోసింది

కోపానికి కారణం తెలీదు సుబ్బారావుకి

తనెందుకిలా కొన్ని రోజుల నుంచి ముబావంగా వుంటూ, పరద్యానంతో ఉంటుందో

సారిడాన్ మాత్ర వేసుకుంటావా?

'నాకు తెలుసు' మీరేం చెప్పవలసిన అవసరం లేదన్నట్టు ముఖ కవలికలు చెబుతున్నాయి

ఏమిటో! ఆడవారి మనస్తత్వం ఎప్పుడు, ఎందుకు, ఎలా ప్రవర్తిస్తారో అర్ధంకాదు – పెరట్లోకి వెళ్ళాడు

పెరట్లో నున్న జానకమ్మగారు ఏరా! ఎందుకు దాన్నలా ఏడిపిస్తావు ఇంటి లక్ష్మి ఏడుపు ఇంటికి మంచిది కాదు వెళ్ళి సముదాయించు అంటూ కోపంగా వార్నింగ్ ఇచ్చింది కొడుక్కి

తనేదో తప్పుచేసిన వాడిలా ఫీలయాడు సుబ్బారావు

అసలు ఆమె ఏడుపుకి కారణం నాకు తెలిసి చస్తేగా తను బుజ్జగించడానికి తనకు తెలిసినంతవరకూ తనెప్పుడూ రాధ మనసు కష్టపెట్టలేదే తనను గురించిగాని, తన పుట్టింటిని గూర్చి గాని నోరు జారలేదే ఏమిటో - ఎటూ, ఏమి తేల్చుకోలేక పోయాడు

చూడు రాదా! ఎందుకిలా వున్నావు?

నీ మనసు కష్టపెట్టానా - ఏమన్నా అన్నానా అంటే క్షమించు

జవాబు లేదు

ఎంత దబ్బున్నదయితే మాత్రం బర్తకు జావాబు చెప్పాలన్న ఇంగిత జ్ఞానం కూడా లేని మనస్తత్వమా డబ్బున్న వారంతా ఇలాగే ప్రవర్తిస్తున్నారా - తనలో నున్న పురుషత్వం ప్రేరణ చెందింది మాట్లాడకుండా పైకి వెళ్ళిపోయాడు కోపంతో అతనిలో నున్న అవేశం అంతా అతని నడక, అడుగుల చప్పుడులలోనే ప్రతిద్వనించింది

* * * * *

బర్త ఇంటిలో వున్నప్పుడు ఎదురింటికి వెళ్ళి వాళ్ళతో అంత చనువుగా నవ్వుతూ ఉండటం

## ఆలోచన

జలజలపారే
సెలయేర్లు
ఇంకి పోతున్నాయ్
గలగలపారే
గోదారి
కావేరి
పినాకిని
కృష్ణవేణి
బాధతో
కృంగిపోతున్నాయ్ –
కాలం
మారి పోతుంది
మనిషిలో
స్వార్థం
పెరిగి పోతుంది
అందుకే
ప్రకృతి మాతలు
తన బిడ్డలపై
అలిగి అలిగి
కుమిలి కుమిలి
నలిగి నలిగి
పోతున్నాయ్
బిడ్డల్ని దప్పికతో
శిక్షించాలా?
దాహం తీర్చి
రక్షించాలా? అని
ఇంకా, అవి
ఆలోచిస్తూనే వున్నాయ్

– ప్రేతాత్మ

## చెదిరిన మబ్బులు

బాదగానే అనిపించింది చదువుకున్న స్త్రీ, పూర్తి స్వతంత్రురాలు ఎన్నో అభ్యుదయ బావాలున్న రాధతో ఎలా చెప్పాలో, ఏం చెప్పాలో తట్టలేదు ఏం చెప్పినా మనస్పర్ధలకు అవకాశమిచ్చినట్లే అవుతుందని చూచీ చూడనట్టు ఊరు కొంటున్నాడు సుబ్బారావు - కాలమే నిర్ణయించాలి -

* * * * *

నిశ్శబ్ద వాతావరణంలో రోజులు గడచిపోతున్నాయి జానకమ్మగారు బర్తతో కలసి కూతురు ఇంటికి వెళ్ళటంతో ఇంట్లో రాద సుబ్బారావులు అదే బార్యాబర్తలు మాత్రమే మిగిలారు గతంలో అయితే ఎంత సంతోషించే వాడో ఇలాంటి అవకాశం దొరికినందుకు

సుబ్బారావు రాత్రిపూట ఎప్పుడొస్తున్నాడో ఏం తింటున్నాడో పట్టించుకొనే వారే లేరు మరి రాత్రి పూట రావటంతో నిలదీసి బర్తను అడగాలనుకుంది రాద ధైర్యం చాలలేదు కావాలనే తనే అతనిని దూరం చేసుకుంటుంది తనే తప్పు చేస్తుందేమోనన్న తలంపు రాకపోలేదు కాని అహం అడ్డు వచ్చి పోతే పోనీ నాకేం నాకు మాత్రం అన్యాయం జరగలేదా అని తన మొండి ఆలోచనతో సముదాయించుకుంది

రాత్రి గడియారం టంగు టంగుమని 12 సార్లు కొట్టిందేమో అలిసిపోయి మరింక అన్ని గంటలు కొట్టలేనన్నట్టు నిద్రలోకి జారుకుంది తనకు నిద్ర పట్టటంలేదు అయినా మంచం మీద దొర్లుతూనే వుంది

వీది గుమ్మంలో రిక్షా గంట అలికిడికి పైకి చూచింది రాద ఎదురింటి రాదిక ఇంట్లో లైటు వెలుగుతూనే వుంది రిక్షా నుంచి ఇద్దరు దిగారు గది తలుపు తీయలేదేమో మసక చీకటిలో ఎవరా అని నిశితంగా చూచింది రాద రిక్షా దిగిన ఇద్దరూ తూలుతూ రిక్షా చుట్టూ దొంగాట ఆడినట్టు ఆడుతున్నారు

ఇంతలో తలుపు తెరచుకుంది

లైటు కాంతిలో చక్రి స్పష్టంగా కనిపించాడు

రాదిక అటూ యిటూ చూచి చక్రిని పట్టుకుంది

చక్రి - రాదిక భుజంపై వాలి నడవలేక నడుస్తున్నాడు రిక్షావాని సహాయంతో గదిలోనికి తీసుకువెళ్ళింది రాదిక

తలుపు మూసుకుంది

ఏమిటి! చక్రి త్రాగుబోతా! తను ఎంతో ఉన్నతంగా ఊహించుకుందే - చ - చక్రి కాకపోవచ్చు - తనుసరిగ్గా చూచినట్టు లేదు ఎంతో 'సౌమ్యుడనుకొన్న అతనిలో ఈ అవలక్షణమా - అది చక్రి కాకపోతే బాగున్ననిపించింది రాధకు

ఇలా ఆలోచిస్తూ ఎంతసేపు ఆ ఇంటి వైపు చూస్తుండిపోయిందో తెలియదు, మానసికంగా బాగా అలసిపోయింది

తన బర్త కూడా కొంప తీసి ఈ అలవాటుకి బానిస కాలేదు కదా! ఏమో! తన అలక్ష్యణా బావం అతనిపై ఎటువంటి ప్రబావం కల్గించిదో అని తలంచేసరికి బయంతో వొణికిపోయింది

రాత్రిపూట రావటం తను పట్టించుకోవటం లేదు తను కూడా త్రాగుతూ వస్తున్నారా? తను ఎంత పొరపాటు చేసింది ఎంత ప్రయత్నించినా నిద్రపట్టంలేదు పట్టినా కలత నిద్రే - అన్నీ పీడ కలలే

అమృత హృదయంతో ప్రేమించే బర్తను తను మోసగించటం లేదు కదా - అంతరాత్మ ఆక్రోశించింది ఏవేవో ఆలోచనలు, ఈ ఆలోచన వలయంలో మనసు సంఘర్షణకు లోనై ఎప్పుడు నిద్రలోకి జారుకుందో తెలియదు

* * * * *

సూర్యోదయమయింది పాలవాడి పిలుపుతో పని మనిషి కేకతో మెలకువ వచ్చింది రాధకు రాత్రి బర్త ఇంటికి వచ్చినట్టు లేదు ఇంటికి కాలేజి నుంచి గంట ఆలశ్యంగా తనకు సంజాయిషీ చెప్పే బర్త రాత్రి తనను వంటరిగా వొదిలే స్థితికి వచ్చారా అనుకుంది కారణం కొరకు ఆలోచించలేదు

ఏం మగాళ్ళు అంటూనే ఇంటి పనులలో పడింది అత్తగారున్నప్పుడే నయం తన చేత ఏ పని

చేయించరు ఆవిడ లేని లోటు ఇప్పుడు తెలుస్తోంది.

తొమ్మిది గంటలకు సుబ్బారావు ఇంటికి వచ్చి హడావిడిగా రాధతో ఏం మాట్లాడకుండానే డ్రెస్ వేసుకొని పైకి వెళ్ళిపోయాడు హడావిడిగా. ఈసారి భర్త మీద నిజంగా కోపమొచ్చింది రాధకు.

రాత్రి వంటరిగా విడిచి పెట్టినందుకు నన్ను క్షమించవా రాధా అని ప్రాధేయపడతారని ఊహించిన రాధకు నిరాశే ఎదురైంది

మంచం మీద కూర్చొని కిటికీ వైపు చూచింది ఎదురింట్లో రాధికనవ్వుతూ కనిపించింది - రాత్రి జరిగిన సంఘటన ఆమె పూర్తిగా మరచిపోయిందా, ఇలా రోజూ జరిగే తతంగమా ఏమిటో ఇలాంటి స్త్రీలు ఉండబట్టే స్త్రీలకు విలువలేకుండా పోయింది. అదే తనైతేనా అనుకుంది.

సుబ్బారావుగారూ! అన్న పోస్టుమేన్ కేకకి గుమ్మం వైపు నడిచింది. తను వస్తున్నట్లు చూచి కూడా స్పీడుగా గదిలోకి విసిరాడు వుత్తరాన్ని.

ఉత్తరం చూచింది - అది తన భర్తకే.

ఎక్కడ నుంచి వచ్చిందో అడ్రసు లేదు

వ్రాత కూడా అపరిచితమే. ఎవరో స్త్రీ వ్రాసినట్లుంది. అటు ఇటు చూచి గదిలోనికి వెళ్ళి కవరుని చింపింది. తనకు తెలిసినంతవరకు పెళ్ళయిన తరువాత ఆ దస్తూరితో వుత్తరం ఎప్పుడూ వచ్చినట్లు లేదు.

మరొకరికి వచ్చిన వుత్తరం చదవటం సంస్కార విరుద్ధమని తెలిసినా అందులో ఏముందోనన్న ఆతృతతో తన భర్తకు ఉత్తరం వ్రాసే స్త్రీ ఎవరా అన్న ఆసక్తితో చదవటం ప్రారంభించింది

ప్రియా ...

ఏమిటీ సంబోధన సిగ్గు లేకపోతే సరి -

మీ ఆవిడ ఇతరుల ఉత్తరాలు చదివేటంత సంస్కారం లేనిది కాదన్న ధీమాతో ఈ వుత్తరం ఇంటి అడ్రసుకు వ్రాస్తున్నాను -

వివాహితునికి ప్రేమలేఖ వ్రాయటం ఈమె సంస్కారమేమో - అనుకుంది రాధ

ఇదివరలో కాలేజీ అడ్రసుకు నా ఆవేదన అనురాగాన్ని తెలుపుతూ ఎన్ని వుత్తరాలు వ్రాసిన మీ నుంచి వో తియ్యటి ప్రేమలేఖ కోసం పరితపించే నాకు చివరకు నిరాశే కలిగింది. మీరు రోజూ స్కూటరుపై కాలేజీకి - వెళ్ళే సమయానికి ఇంటి గుమ్మం దగ్గర నిలబడి చిరునవ్వుతో స్వాగతం పలికే నేనుఈ మధ్య మీరు ఇటు రాకపోవటంతో, మీ గురించి కాలేజీకి వెళ్ళినా అక్కడికి రావటం లేదని తెలిసింది.

మీ మీద ప్రేమతో మీ ఆరోగ్యం ఎలా వుందో తెలుసుకోవాలన్న ఆతృతే నన్ను ఈ వుత్తరం వ్రాయడానికి ప్రోత్సహించింది.

ఏమిటి, ఈయనకు ఆరోగ్యం సరిగ్గా లేదా. కొద్ది రోజులుగా అతనిని, అతని సుఖాలను పట్టించుకోలేదే - తను నిజంగా - ఉత్తరం చదవటం ...

మీరే నా దైవం, మీతోనే నా జీవితం వివాహితునితో ఏమిటీ ప్రేమ అని ఆశ్చర్యపడవద్దు. మీ పాద దాసిగా వుండటానికి అవకాశం కల్పించండి. మీ ప్రేమాభిమానంతో వ్రాసే మీ జవాబు కొరకు ఎదురు చూసే మీ ప్రేమ దాసి -

ఉత్తరం చదువుతుందేగాని మనసు తన అదుపులో లేదు. ఏమిటీ ఈయన్ని ప్రేమించే వాళ్ళున్నారా పాపం ఈమెకు ఇంతకన్నా అందమైన వాడు దొరకలేదేమో కోపంగానే అనుకుంది. ఇంతలో అమ్మగారూ అన్న పిలుపుకి వెంటనే వుత్తరాన్ని తలగడ క్రింద దాచేసింది

మనసు అస్తవ్యస్తంగా వుందేమో ఏమి తోచక ఎదురింటి రాధికతో కాలక్షేపానికి బయలుదేరింది తలుపు తాళం వేసి

తలుపు తట్టడంతోనే తలుపు తెరచుకుంది. తన కోసమే ఎదురు చూస్తున్నట్లు.

ఆ! రండి, రండి అంటూ ఆహ్వానించాడు చక్రి

'పరవాలేదులెండి మళ్ళీ వస్తాను వెనుతిరిగింది వెళ్ళాలని ఇష్టం లేకపోయినా.

రాధిక లోపల వుంది, పిలుస్తాను కూర్చోండి.

ఈసారి ఎదురు చెప్పలేకపోయింది రాధ

కుర్చీలో కూర్చుంది

'ఏమిటీ మధ్య కలలో కూడా కనిపించటం లేదే?' అటూ ఇటూ చూసింది ఎవరిని ఉద్దేశించి మాట్లాడుతున్నారోనని -

"మిమ్మల్నే"

ఆ! నన్నా! అనుకుంది - అనలేకపోయింది పైకి

ఏమిటో! ఆలోచిస్తున్నట్లున్నారు ఈ పత్రిక చూస్తుండండి బోరు కొడుతుందేమో అని పత్రికను అందించాడు

పత్రికను అందుకుంటున్న చేతిని గట్టిగా పట్టుకున్నాడు చక్రి

ఈ హఠాత్పరిణామానికి రాధ గాభరాపడింది

'చేతులను విదిలించుకోబోయింది.'-

ఎంత ప్రయత్నించినా చేతులను తీసుకోలేకపోయింది- చేతి వేళ్ళను ముద్దు పెట్టుకున్నాడు చక్రి -

ఛీ . నీచుడా - ఏమిటీ పని ... తడబడుతూన్న కంఠంతో నెమ్మదిగా అంది.

చెమటలు పట్టాయి; నోట మాట తడబడుతుంది. గొంతు బొంగరు పోయింది.

ధైర్యం చేసి వెర్రి ఆవేశంతో ముందుకు త్రోసింది బలంగా -

తలుపు తీసే సమయానికి అడ్డు వచ్చి -

తలుపు మూసాడు 'గట్టిగా పట్టుకున్నాడేమో ఎంత పెనుగులాడినా లాభం లేకపోయింది

తను ఎంత పొరపాటు చేసింది. వెంటనే టేబులు పైనున్న ఇత్తడి ఫ్లవర్‌వైజుని పైకెత్తి అడ్డుతొలగండి ముందుకు అడుగు వేసారా! గట్టిగా అరచి గొడవ చేస్తాను బొంగరు పోయిన కంఠంతో హెచ్చరించింది.

వికటంగా నవ్వుతూ అరవండి, నాకేం, నా ఇంట్లో నా భార్య లేని సమయంలో నన్ను మీరే బలవంతం చేస్తున్నారని నేను గొడవ చేస్తా ధీమాగా చెప్పాడు.

అతని గొంతుకలో తను ఊహించిన శ్రావ్య సంగీతం వినిపించలేదు, కర్కసంగా వుంది.


రండి - మర్యాదగా - నా కోరిక తీర్చండి దగ్గరకు జరిగాడు

మూర్ఖుడా - సౌశీల్యమూర్తిగా ఆరాధించిన నీలో ఇంత నీచ గుణముందా? నువ్వింత కుసంస్కారివా - తనెందుకిలా బాహ్య అందానికి మోజుపడింది.


ఏం చేయాలో, ఏం జరుగుతుందో చెప్పలేని నిస్సహాయ స్థితిలో ఉంది రాధ.

"ఈ రోజు నా నుండి తప్పించుకోలేవు!" అంటూ గట్టిగా చెయ్యి పట్టుకున్నాడు

ఎంత విదిలించినా లాభం లేకపోతుంది. త్రాగున్నాడేమో వాసన భరించలేకుండా వుంది. తన నిస్సహాయతకు కళ్ళ వెంట కన్నీరు కారింది. తనేమి సహాయపడలేనన్నట్లు భౌతికంగా, మానసికంగా అలసిపోతుంది, నిస్సత్తువుగా వుందేమో - రొప్పుతూ 'గిజ గిజ లాడుతుంది అతని పట్టు నుంచి



# ఈ వేమన పద్యాలు




తప్పించుకోలేక పోతుంది

జరగగూడనిది ఏమైనా జరిగితే - ఈ ఆలోచనతో బోరున ఏడ్చింది

ఇంతలో బాత్ రూము నుంచి వచ్చిన రాధిక బలంగా చక్రిని వెనక్కి నెట్టింది పట్టు విడిచిన వెంటనే తల వంచుకొని, ఏడుస్తూ బయటకు వెళ్ళింది రాధ

ఇంటి తాళం ఎలా తీసిందో తనకే తెలియదు ఏదో తప్పు చేసిన దానిలా ఇంట్లోకి నెమ్మదిగా భయంతో, దడతో బెడ్ రూములోనికి వెళ్ళి మంచంపైపడి వెక్కి వెక్కి ఏడ్చింది వోదార్చడానికి ఎవరూ లేరు అలా ఏడుస్తూ ఏడుస్తూ

## చెదిరిన మబ్బులు

మానసికంగా కృంగిపోయి తనకు తెలియకుండానే మూర్ఛపోయింది

మధ్యాహ్నం ఒంటి గంటకు సుబ్బారావు వచ్చి తలుపులన్నీ తీసి ఉండటంతో భయపడి లోనికి పరిగెత్తాడు మంచంపైనున్న రాధను చూసాడు

రాధ మంచంపై బోర్లా పడుకుని వుంది

ఆప్యాయంగా అనురాగపూరితంగా-

రాధా! రాధా! లేపాడు.

రాధ లేచింది - 'ముఖమంతా వాచిపోయి వుంది కన్నీరు ముఖంపై ఎండిపోయి దారులు ఏర్పరచాయి ఎంతసేపు ఏడ్చిందో ఏమో! దీనికంతకూ తనే కారణం రాధ ముఖంలో ఇదివరకటి అహపు చ్ఛాయలు ఏమి కనిపించటంలేదు ఎంతో ప్రశాంతంగా, నిర్మలంగా వుంది ముఖం భర్తను చూడగానే బోరున ఏడ్చింది

'రాదా' నీ మనసు బాగున్నట్లులెదు మార్పుకోసం కొన్ని రోజులు మీ అమ్మ దగ్గర వుంటే బాగుంటుంది ఆలోచించు సాయంత్రం నిన్ను దిగబెడతాను - ప్రేమతో తల నిమురుతూ అన్నాడు

రాధ ముఖాన్ని దగ్గరకు తీసుకొని నుదిటిపై ముద్దు పెట్టాడు

ఏం - అభ్యంతరం చెప్పలేదు

ఆశ్చర్యం - మరోసారి ముద్దుపెట్టాడు సుబ్బారావు

లేదండి - నేనెక్కడికి వెళ్ళను - నా జీవితమంతా మీ పాదాల దగ్గరే -నన్ను క్షమించండి క్షమించండి - అంటూ భర్త వొడలో ముఖాన్ని వుంచి పసిదానిలా వెక్కి వెక్కి ఏడ్వటం

ఇందులో నీ తప్పేముంది - ఇదంతా వో పీడ కలలా మర్చిపోదాం

ఇంకా వెక్కి వెక్కి ఏడుస్తుంది

ఎంతసేపు ఏడ్చిందో ఏమో కన్నీరు పూర్తిగా ఇంకిపోయింది ఇక రక్తమే కారుతాదన్నట్లు కళ్ళు రెండు చింతనిప్పులలా తయారైనాయి

వోదార్చలేక పోతున్నాడు సుబ్బారావు

నన్ను క్షమించండి' ఇన్నాళ్ళు నా మూర్ఖత్వం వలన విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయి ఏది మంచో, ఏది చెడో తెలుసుకోలేని అజ్ఞానంలో మిమ్మల్ని బాధపెట్టాను కించపరచాను ఇన్నాళ్లకు నా కళ్ళు తెరచుకున్నాయి

**మీరే నాకు కావాలి, మీరే నా జీవితం, మీరే నా సర్వస్వము అంటూ భర్తను గట్టిగా పట్టుకొని బోరున ఏడుస్తుంది.**

**ఎంత వోదార్చిన లాభం లేకపోతుంది - చూడు రాధా! నన్ను నివ్వేం బాధపెట్టలేదు ... అయినా మనమధ్య అరమరలెందుకు. ఇదంతా వో పీడ కల అన్నాగా. మర్చిపో- లే! ముఖం కడుక్కో**

**నువ్వంటే నా పంచ ప్రాణాలని నీకు తెలుసు. నా మాట నమ్ము. ప్రకృతి స్త్రీపురుషు లిద్దరికీ సమాన ధర్మాన్ని నిర్దేశించింది స్త్రీ పదార్థమైననాడు పురుషుడు చైతన్యమేగా - ఊరుకో - ఏం జరిగినా భార్యాభర్త లిద్దరూ కారకులే. వోదార్చాడు. రాధ ముఖంలో ఇదివరకటి విషాద ఛాయలు, నిక్షిప్తమై ఉన్న దుఃఖం కట్టలు తెంచుకుని ప్రవహించి పోయిందేమో నిర్మలంగా కనిపించింది సుబ్బారావుకి.**

**ఈసారి రాధ ముఖంలోకి సూటిగా చూసాడు. తను వ్రాయించిన ఉత్తరానికి ఇంత ప్రభావముందా అని తన తెలివికి తానే సంబరపడి గట్టిగాహృదయానికి హత్తుకున్నాడు రాధను - కాని ఎదురింటిలో జరిగిన సంఘటన ఈ స్థితికి కారణమని తెలియదు పాపం సుబ్బారావుకి. తెలియకపోవటమే మంచిదేమో -** □